ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

## నేడు ఎంసెట్ ఫలితాలు

- మ.12గంటలకు విడుదల..
- అభ్యర్థుల మొబైల్స్‌కే ర్యాంకులు

అమరావతి, మే 1(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎంసెట్-2018 ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడలో వీటిని ప్రకటిస్తారు. ఫలితాలు విడుదల కాగానే మెసేజ్ రూపంలో అభ్యర్థుల మొబైల్ నంబర్లకు ర్యాంకులను పంపిస్తారు. వీటితోపాటు www.andhrajyothy.com, www.sche.ap.gov.in/eamcet, www.vidyavision.com,www.manabadi.com,www.manabadi.co.in,www.schools9.com వెబ్‌సైట్లలోనూ ఎంసెట్ ఫలితాలు అందుబాటులో ఉంటాయి.

## సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా ఆమోదం

**జేఎన్టీయూకే, మే 1:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు జయప్రసాద్ సిద్ధాంత వ్యాసానికి జేఎన్టీయూకే పీహెచ్‌డీగా ఆమోద ముద్ర వేసినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సాయిబాబు తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్‌ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించిందన్నారు. జయప్రసాద్ ప్రస్తుతం జేఎన్టీయూకేలోని యూసీయూకే మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.

ఈనాడు

## నేడు ఎంసెట్ ఫలితాలు

### మధ్యాహ్నం 12 గంటలకు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎంసెట్-2018 ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు మానవ వరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు విజయవాడలోని డివి మేనర్ హోటల్‌లో విడుదల చేయనున్నారు. ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగిన ఎంసెట్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 2,64,295 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగానికి 1,90,924 మంది రాయగా, అగ్రికల్చర్ మెడికల్ విభాగానికి 73,371 మంది రాశారు. అభ్యర్థులు నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా ర్యాంకులు పంపిస్తారు. ఫలితాలనుwww.sche.ap.gov.in/eamcet,www.vidyavision.com,www.manabadi.com,www.manabadi.co.in,www.schools9.com వెబ్‌సైట్ల ద్వారా పొందవచ్చు.